నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 25, డిసెంబర్ 2024 పేజీలు - 8

# ఇండ్ల సర్వే పకడ్బందిగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బం దిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాం బాబు అన్నారు. మంగళవారం కోదాడ మున్సిపాల్టీ పరిధిలో గల శ్రీరంగాపురంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేని అదనపు కలెక్టర్ పి.రాంబాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేకి వెళ్ళినప్పుడు లబ్దిదారులను వారికి సంబందించిన ఖాళీ స్థలం వివరాలను తెలుసుకొని ఆన్ లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, మేనేజర్ రాబిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, చిట్యాల

# పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**నల్గొండ జిల్లా బ్యూరో**


నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్, చిట్యాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి ఎస్.ఐలను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి పలు రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా మిగతా 2లో

# రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన గుత్తా, కోమటిరెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని ఆయన అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.



రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్రిస్మస్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. "నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించు..." అంటూ బైబిల్‌లో ఏసుక్రీస్తు చెప్పిన సందేశం ప్రతీ మనిషి పాటిస్తే ప్రపంచంలో వివాదాలు, యుద్ధాలే ఉండవని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. తప్పులకు క్షమాపణలు కోరడం.. బాధితులకు అండగా నిలవడమే క్రిస్మస్ చెప్పే సందేశమని మంత్రి తెలిపారు. ప్రపంచానికి ప్రేమ, సేవ, కరుణ, త్యాగం, క్షమాగుణం. వంటి అద్భుతమైన జీవన మార్గాలను అందించిన జీసస్ స్ఫూర్తిని కొనసాగించేందుకు మనమంతా ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. ఆ ఏసుక్రీస్తు దయతో తెలంగాణలో ప్రజలంతా పాడిపంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ప్రార్థించారు.

# పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర యొక్క పరిసరాలను లల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం పరిశీలించారు. జాతర యొక్క పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీసు అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు ఆదేశించారు. జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలన్నారు. అనంతరం దైవదర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్సై మహేశ్వర్ సిబ్బంది ఉన్నారు.





# మున్సిపాల్టి అభివృద్దే ద్యేయంగా కృషి

## ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటి అభివృద్దే ద్యేయంగా కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి చైర్మెన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన జరిగిన మున్సిపాల్టి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని మున్సిపాలిటి లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో చెత్త సేకరణ వాహనాలకు డీజిల్, పెండింగ్ ఉన్న బిల్లులు, మున్సిపాలిటిలోని పలు వార్డులలో ఉన్న సమస్యలు, కౌన్సిలర్‌లకు ఇవ్వవలసిన జీతాలు, తదితర సమస్యలు చర్చించినట్లు పలువరు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయరాములు, కమీషనర్ వెంకటమణికరణ, కౌన్సిలర్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ సభ్యుల పై నిరాధారమైన ఆరోపణలు తగదు

## హాలియాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వివరాలు 8లో

# బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక



చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి రామచంద్రం, గుడ్డేటి శేఖర్ యాదవ్‌లు బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ సమక్షం లో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ఎక్కువ ప్రజలకు చేరవయ్య అని మోడి పాలన ప్రజలు సంతృప్తిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గునుగంటి స్వామి, కార్యదర్శి జక్కలి శ్రీశైలం యాదవ్, వట్టి లింగస్వామి, పిసాటి నర్సిరెడ్డి, పగిల్ల కిరణ్ రెడ్డి, కొంతం గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### రాజపేటలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు కోసం

# కురుమ సంఘం సమావేశం

### - మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో

### జూకంటి ప్రవీణ్ కుమార్‌కు సన్మానం



రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు కోసం మంగళవారం మండల కేంద్రములోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వస్ప రి సుధాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసుకో వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 27న రాజపేటలో నిర్వహించే కురుమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు దశాబ్దాలుగా బడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో వారిని మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయ కులు మీస బాలమల్లయ్య,పుప్పాల నర్సయ్య, రేగు సిద్ధులు, చీర మహిపాల్, మర్ల నాగరాజు, గవ్వల సిద్దేశ్వర్, చిన్నం బాలరాజు, బాల్ద శ్రీకాంత్, చేట్కూరి కుమార్,ఎమ్మ శ్రీను, ఎమ్మ భాస్కర్ కాకళ్ల ఉపేందర్, మాపు భాస్కర్, కాకళ్ళ శ్రీకాంత్, వస్పరి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



### నల్లగొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, చిట్యాల

# పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాము ఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ జిల్లా ఎస్పీ**

నల్లగొండ జిల్లాలో ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతనంగా వచ్చిన వారిలో 22 మంది సిబ్బంది వీరిలో 5 గురు మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందనీ అన్నారు. వీరు పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విదులు నిర్వహించనున్నారనీ తెలిపారు. నిన్ననే దురదృష్టవశాత్తూ పట్టణంలోని హెవి వెహికిల్ క్రింద పడి ప్రమాదానికి గురై ఒక బాలుడు మరణించాడని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పట్టణంలోకి హేవి వెహికిల్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారిం చవచ్చని తెలియజేశారు. అదేవిధంగా వాహనదారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియ జేశారు. వాహనాలు అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించాలని, హెల్మెట్‌ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్‌లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ రాజు, చిట్యాల యస్.ఐ ధర్మా, సిబ్బంది ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ హాస్పిటల్ యజమాని డాక్టర్. రాఘవేంద్ర గౌడ్ నిఖీత దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తన వంతు సేవగా కఠోర దీక్షను పాటించే అయ్యప్ప స్వాములకు ఒక పూటైన అన్నప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు అనంతరం గురుస్వాములు ఎల్లంకి మురళి గంగాపురం రాములు ఆధ్వర్యంలో అన్నదాతను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దానోజు వెంకటాచారి, బల్లూరి దేవేందర్ రెడ్డి, దంతూరి స్వామి, బల్లూరి నరేష్ రెడ్డి, పసు నూరి ఆనంద్, తోటశేఖర్, మోటే లింగస్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మానవత్వం... నిజాయితీ చాటుకున్న బొడిగె సాయిబాబా కీర్తి దంపతులు




భువనగిరి, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగె సాయిబాబా కీర్తి దంపతులు భువనగిరిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి మంగళవారం వెళ్లారు. అక్కడ వారికి ఒక బంగారు ఉంగరం దొరికింది. వెంటనే 100 నెంబర్ కు డయల్ చేసి పోలీసులకు సమా చారం అందించారు. వారు అక్కడకు చేరుకుని ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలని పోలీస్ స్టేషన్ కు పిలిచి సాయిబాబా దంపతుల చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. బాధ్యతగా మానవత్వం.. నిజాయితీ చాటుకున్న ఈ దంపతులను పోలీసులు అభినందించారు.

# పెంచిన కూలి రేట్ల జీవో విడుదల చేయకుంటే సమ్మె తప్పదు

### ఏఐటీయూసీ



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్లు జీవోను ఈనెల 31వ తేదీ వరకు విడు దల చేయని యెడల తేదీ 1 జనవరి 2025 నుండి హమాలీ ఎగుమతి దిగుమతి నిలుపుదల చేసి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్లు జిఓను వెంటనే విడుదల చేయాలని సివిల్ సప్లయి డి.ఎం ఎస్. జగదీశ్ కుమార్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీ, స్వీపర్లకు కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వాల్సి ఉంది. ఇట్టి విషయమై తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగిందని,3 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ జరిగిన ఒప్పందని అమలు చేయనందున తేది 1 జనవరి 2025 నుండి ఎగుమతి దిగుమతి నిలుపుదల చేసి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఇమ్రాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, కార్యదర్శి గౌరవంతుల శ్రీనివాస్, కృష్ణ, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ 60 వసంతాల పండుగ

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోడకొండ్లలో సమావేశం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : విశ్వహిందూ పరిషత్ 60వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వెంకటేశ్వర నగర్ మాల్ శబరి కొండ అయ్యప్ప స్వాముల దీక్ష శిబిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోటగిరి .సంతోష్ జిల్లా ప్రాంత ప్రచారక్ మరియు వంశీ సహ ప్రాంత ప్రచారక్ పాల్గొని హిందూ ధర్మం గురించి అనేక విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి గోవర్ధన్ సందుపట్ల రాజేష్, వెంకటరమణ, గోవిందరాజు, మల్లోజు జగతయ్య, మట్ట యాదయ్య, వినీత్, అండేకార్ శేఖర్, రఘు అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆటో..

### అక్కడికక్కడే వ్యక్తి మృతి

### మరో మహిళకు తీవ్ర గాయాలు

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన చింతపల్లి మండలంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నేరడు గొమ్ము మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బాణావత్ జాను 45 సంవత్సరాలు అతని భార్య బాణావతి మంగి 40 సంవత్సరాలు భార్యాభర్తలు ఇరువురు కలిసి సోమవారం రాత్రి 23 రాత్రి టిఎస్ 05 యుఎఫ్ 7151 నెంబర్ గల ఆటోను తీసుకొని దాసర్లపల్లి గ్రామం నుండి హైదరాబాద్‌కు వెళుతుండగా మంగళవారం ఉదయం తెల్లవారుజామున మార్గమధ్యలో చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ శివారులో కెవిఎస్ స్పిన్నింగ్ మిల్ సమీపంలో హైదరాబాద్ హైవే రోడ్డుపైన ఏపి 16 టిఇ 4989 నెంబర్ గల రోడ్డుపై ఏలాంటి ఇండికేటర్స్ లేకుండా అజాగ్రత్తగా నడిరోడ్డుపై నిలిపి ఉన్న లారీని మూల మలుపు వద్ద వెనక నుండి హైదరాబాద్ వెళుతున్న ఆటో బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ బాణావత్ జానుకు తలకు బలమైన గాయాలు కావడంతో బాణావత్ జాను(45) అక్కడికక్కడే మృతి చెందాడు. బాణావత్ జాను భార్య మంగికి ఎడమ చేయి విరిగింది. కళ్ళలో నుండి రక్తం వస్తూ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాణావత్ జాను కుమారుడు బాణావత్. గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.యాదయ్య పేర్కొన్నారు. మృతుడు బాణావత్, జాను హైదరాబాదులో ఆటో నడుపుతూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నాడు.

# నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయాలి

## కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వినియోగదారులు ఎక్కడ నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించబడింది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు.ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా నిలబడి సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ "మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే" అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్లైన్లో వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా " వర్చువల్ విధానంలో వినియోగదారుల కేసుల పరిష్కారం " కాగా ఈ విషయంపై వినియోగదారుల సంస్థల తరఫున శ్రీనివాసరావు, బాలేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులకు సరైన సేవలు నాణ్యత లోపం లేని వస్తువులు అందించడమే వినియోగదారుల చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ రోజా రాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి అనంతనామదేయుడైన శ్రీవారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు,సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30 ని లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు. చిన్మయ ఆధ్యాత్మిక సాధన శిబిరం 68వ వార్షికోత్సవం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో చిన్మయ ఆధ్యాత్మిక సాధన శిబిరం వారు ఓం పతాక ఆవిష్కరణ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ ఆచార్య సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆనంద ప్రభు, ప్రెసిడెంట్ బిపి సింఘాల్, కోశాధికారి కుమారి ఇందిరా రాణి ఈ కార్యక్రమం కార్యనిర్వాహకురాలు రాచకొండ శ్రీలక్ష్మి పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథులు ఐ ఎఫ్ ఎస్ రమా ప్రసాద్, డాక్టర్ ఎన్‌విఆర్ఏ రాజా పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెచ్చరిల్లుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

# క్రిస్మస్ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వీరేశం, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీరేశం మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, వివిధ గ్రామాల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**రెయిన్‌బో డైరెక్టర్ పుట్టినరోజు వేడుకలు**

మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్. కాజ నవాజ్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్కూల్ అధ్యాపకులు సరఫరాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, శంకర్, కళమ్మ, సత్యనారాయణ, పీఈటి రమేష్, నరసింహ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ల పై బిగ్ టీవీ చేసిన ఆరోపణలు అవాస్తవం

## బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై బిగ్ టివి యాజమాన్యం చేసిన ఆరోపణలు అవాస్తమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో ఆలేరు నియోజకవర్గంలో పైళ్ల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు భువనగిరి నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన 10 సంవత్సరాల కాలంలో గ్రామ గ్రామాన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందిన అభివృద్ధి ప్రదాత శేఖర్ రెడ్డి అని కొనియాడారు 200 ఎకరాల భూమి ఎక్కడుందో నిరూపించాలని ఇలాంటి చౌకబారు ఆరోపణలు బిగ్ టీవీ యాజమాన్యం మానుకోవాలని విమర్శించారు. ఐటీ సోదాలు నిర్వహించిన ఎలాంటి ఆధారాలు దొరకక కడిగిన ముత్యం లాంటి మనసున్న మాజీ ఎమ్మెల్యే పైళ్లపై ఆసత్య ప్రచారాలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు దేగల పాండు యాదవ్ ఎడ్ల నిరంజన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎండి అప్రోజ్ పలుసం రాజు కల్లెం మారయ్య ఐటిపాముల ప్రభాకర్ పోలెపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికలు వాయిదా

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఈనెల 26న జరిగే మత్స్య పారిశ్రామిక సహకార ఎన్నికలు సంఘం సభ్యులకు స్కిల్ టెస్టు చేయకుండా ఎన్నికలు నిర్వహించకూడదని హైకోర్టును ఆశ్రయించగా జీవో నెంబర్ 35618 ప్రకారం నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఎన్నికలు నిలుపుదల చేయుటకు ఏడిపిఓకు యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపారు.

# అర్థ శాస్త్రంలో జెర్రిపోతులగూడెం వాసికి పిహెచ్‌డిలో డాక్టరేట్



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం, జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందినబేతు కోటయ్య బుచ్చయ్యల కుమారుడు బేతు సుధాకర్ చారికి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేటు ను యూనివర్సిటీ పరీక్షలు విభాగం ప్రకటించింది. ప్రొఫెసర్ బి.నారాయణ పర్యవేక్షణలో "ఏ స్టడీ ఆన్ అగ్రికల్చరల్ గ్రోత్ అండ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ డిస్పారిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ పరీక్షలు విభాగం అధికారులు ఆయనకు పీహెచ్ డీ పట్టాను ప్రధానం చేసినట్లు ఒక ప్రకటనలో విడుదల చేశారు. అంతేకాకుండా అతను పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో వివిధ పరిశోధన పత్రాలను సమర్పించారు మరియు అతను రాసిన ఆర్టికల్స్ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమైనాయి, జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన బేతు సుధాకర్ చారి తల్లి దండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ ఉన్నటువంటి కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నారు అక్షర జ్ఞానం లేని తల్లిదండ్రులు తమ కొడుకు డాక్టరేట్ పొందటాన్ని సంతోషం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా సుధాకర్ చారి డాక్టరేట్ సాధించడంతో ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు మరియు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

# జమ్ము శంకరయ్య మృతికి నివాళి



భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూ రు గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు, కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్, జమ్ము శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహాన్ని మంగళవారము మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సామ ఫౌండేషన్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ, మాజీ సర్పంచ్ దోటి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవీందర్ తదితరులు ఉన్నారు.

# రాయబండి జగనాచారి మృతి బాధాకరం

## కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

## – కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రాయబండి జగనాచారి ఇటీవల ఆకాల మృతి చెందడం బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం జగనాచారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన భార్య పద్మమ్మ తల్లి అండాలుకి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నక్కనమోని పరమేష్, అనంతుల మల్లేష్, కూన వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గజ్జెల రామకృష్ణకు పురస్కారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రవీంద్ర భారతిలో విశ్వభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ నిర్వహించిన అవుసుల భాను ప్రకాష్ రచించిన కశ్శి పుస్తకావిష్కరణ సభలో మంగళవారం భూదాన్ పోచంపల్లికి చెందిన కవి గజ్జెల రామకృష్ణకు నేత వృత్తిలో ఉంటూ సాహితీ సృజన చేస్తున్నందుకు గాను టి.గౌరీశంకర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. నేత వృత్తి లో కొనసాగుతూ "దీపముండగానె చంద్రడు లేని ఆకాశం"కవితా సంపుటాలు తీసుకురావడం విశేషమని పలువురి సాహితీ వేత్తలు కొనియాడారు. ఈ కార్యక్రమానికి సినీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ యువత కు వివిధ కోర్సుల కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు బేసిక్ కంప్యూటర్స్( డాటా ఎంట్రీ ఆపరేటర్స్)కోర్సుకు గాను 3 1/2నెలల కాలపరిమితి, విద్యార్హత ఇంటర్మీడియట్ పాస్ ,ఎకౌంట్ అసిస్టెంట్ (ట్యాలీ)కోర్సుకు గాను 3 1/2నెలల కాలపరిమితి, విద్యార్హత బీకాం పాస్, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కోర్సుకు గాను 3 1/2నెలలు కాలపరిమితి, విద్యారత ఇంటర్మీడియట్ పాస్, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీస్ కోర్సుకు గాను 3 1/2 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కోర్సుకు గాను 4 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, ఎలక్ట్రీషియన్ కోర్సుకు గాను 5 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ మరియు సర్వీస్ కోర్సుకు గాను 4నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల 18 నుండి 30 వయసు గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో 2 జనవరి 2025 న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# అరెస్టు రిమాండ్

వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రానికి చెందిన కళ్లెం శ్రీనును మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ యుగంధర్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా క్రైమ్ నెంబర్ 337 కేసులో శ్రీను గత నెల రోజులు తప్పించుకొని తిరుగుతుండగా ఈ వాహనాల తనిఖీలు పట్టుబడ్డాడు ముద్దాయి శ్రీనును అరెస్ట్ చేసి నల్గొండ జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## టిడిపి సభ్యత్వ నమోదు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రధాన కార్యదర్శి మర్కాల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తిగుల్ల ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు సత్తయ్య, పెంటయ్య, చంద్రయ్య, బుచ్చయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గోన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తహసిల్దార్‌కు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల సీనియర్ జర్నలిస్టు గౌరవ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్‌కు మంగళవారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు ఎండీ ఇబ్రహీం, కనతాల శశిదర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ గౌడ్, కోశాధికారి బత్తుల గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ గౌస్, బోయపల్లి యాదయ్య, సహాయ కార్యదర్శులు మీర్జా హర్షద్ బెగ్, ముత్యాల రమేష్, సంయుక్త కార్యదర్శి మద్దెగల్ల నర్సింహ, నడిగొటి నాగేష్, కార్యవర్గ సభ్యులు ఎండీ తక్కివొద్దిన్, లవణం ఉపేందర్, ఎండీ నజీమ్, లవణం చంద్రశేఖర్, నాగటి యాదయ్య, నడిగోటి కృష్ణ, మాంద్ర సత్యం, పరశరాములు పాల్గొన్నారు.

## వెల్లంకిలో అయ్యప్ప మహా పూజా



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజా మండలంలోని వెల్లంకి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్పా దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజను కనుల పండుగ నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో గణపతి సుబ్రహ్మణ్యస్వామిల పూజల అనంతరం కలశస్థాపన చేశారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పుష్పార్చన చేశారు. 18 మెట్ల పై పడిన వెలిగించి పరవశించిపోయారు.మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి దంపతులు అయ్యప్ప మాలదారులకు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎడ్ల కృష్ణారెడ్డి, మొగిలి రమేష్, గట్టు బాల్ రెడ్డి, ఢిల్లీ ప్రమోదరెడ్డి, నర్సింగరావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కొండపైన పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగ వారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కార్తీక్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహిం చారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయం భూలను కవచం మూర్తు లను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూ ర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచా మృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## ధరలకు అనుగుణంగా రైస్‌మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

### – ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రైస్‌మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచేందుకు రైస్‌మిల్ యాజమాన్యాలు ముందుకు రావాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం ఐఎన్‌టియూసి, బిఆర్‌ఎస్‌కెవి,సిఐటియూ సంఘాలకు చెందిన నాయకులు జానయ్య,సైదులు,పర్వతాలు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ రైస్‌మిల్ డ్రైవర్ల ఈఎస్ఐ,పిఎఫ్ విషయంలో నిర్లక్ష్యం చే యకుండా వాటిని అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నాయకులు బెల్లంకొండ గురవయ్య,చింతకాయల రాము,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, మేకపోతుల వీరబాబు,వెంకన్న, ఎర్రయ్య, తిరపయ్య, కోటేశ్వరరావు,ధనమూర్తి, బిఆర్‌ఎస్‌కెవి జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియూ జిల్లా నాయకులు శీలం శ్రీను పాల్గొన్నారు.

## జనవరి 1 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : జవనరి 1 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్విని యోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మల్లిఖార్జున్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీనంలో భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతికపరంగా మార్పుల కోసం ఈ నెల 28 నుండి 30 వరకు బ్యాంకు సేవలను నిలివేయడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు జరుగుతుందని ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు ,9 రీజనల్ కార్యాలయాలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీలనం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకుకు సంబంధించి ఖాతాదారులకు ఏమైనా సందేహాలుంటే బ్యాంకులో సంప్రదించాలని కోరారు.సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ రాధాకృష్ణ, క్యాషియర్ వీరబాబు, మనీషా, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయం వద్ద టెండర్ కం వేలం



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ వస్తువుల విక్రయానికి టెండర్ కం వేలంను మంగళవారం ఆలయ అధికారులు నిర్వహించారు. గాజులు, కిరాణం విక్రయానికి గాను రూ. 9. 20లక్షలకు వేలంను నిల్వనూరు మండలం టుంటిపల్లి గ్రామానికి చెందిన గుండా నాగరాజు వేలంపాటను దక్కించుకున్నారు.కాగా మిఠాయిలకు, కొబ్బరికా యల విక్రయాలకు సరైన పాట రానందున ఈ నెల 30కి వాయిద వేస్తున్నట్లు ఎండొమెంటు ఇన్‌స్పెక్టర్ సుమతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జల్లెపల్లి జయరామయ్య, మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, సీనియర్ అస్టేంట్‌లు జినుకుంట్ల చంద్రయ్య, నాగేశ్వరావు, జూనీయర్ అస్టేంట్‌లు ఉపేందర్‌రెడ్డి, అంజనేయులు, నాగరాజు, కట్ట రాజయ్య, సిబ్బంది నాగరాజు, శ్రీకర్ పాల్గోన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది.అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారులు తీరారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు, వడి బియ్యం,చీరే సారేలను సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. కోరిను కోరికలు నెరవేరాలని కోరుతూ వెప కొమ్మకు ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.పరుశరాముని విగ్రహంవద్ద, ఆలయం ముందు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొంత మంది భక్తులు బోనాలతో వచ్చి బోనాలను డప్పుచప్పుళ్ళనడుమ ఊరేగింపు, ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. ఇదిలా ఉంటే ఆలయ సిబ్బంది భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాల్లు చేసారు. ఆలయ ఈవో జయరామయ్య, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అర్ధశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టాను పొందిన సుధాకర్‌చారి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లక్ష్య తండా గ్రామపంచాయతీ కార్య దర్శిగా పనిచేస్తున్న బేతు సుధాకర్‌చారికి ఉస్మానియా యూనివర్సిటి ఆర్థికశాస్త్రం విభాగంలో డాక్టరేట్‌ను యూనివర్సిటి పరీక్షల విభాగం ప్రొఫెసర్ బి.నారాయణ పర్యవేక్షణలో స్టడీ ఆన్ అగ్రికల్చర్ గ్రోడ్ అండ్ ఇంటర్ డిస్టిక్ డిస్పాటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై యూనివర్సిటి అధికారులు డాక్టరేట్ ప్రధానం చేశారు. బేతు సుధాకర్‌చారికి పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.బేతు సుధాకర్‌చారి డాక్టరేట్ సాధించడంతో ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు,స్నేహితులు,పరిశోధక విద్యార్ధులు అభినందించారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం

## రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం లాంటిదని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అన్నారు. మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన రడం భారతి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ. 25000 రూపాలయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిపి ఆయన లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదె బిక్షమయ్య, పుణ్ణం లింగయ్య, గాదె శ్రీను, గాదె శంకరయ్య, బోమ్మగోని రామచంద్రం, రడం నర్సింగ్ రావు, రాములు, పాండు, మల్లయ్య, పాల్గొన్నారు.

# గతంలో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజెపికి పడుతుంది



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రజలందరికి ఓటు హక్కును జాతి, లింగ బేదం లేకుండా సమాన హక్కులను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకు కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. గతంలో అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసిన చరిత్ర బిఎస్పీ పార్టీకి ఉందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ చిత్రపటాన్ని, రాజ్యాంగాన్ని చూపించినా గాని వారికి ఓటు వేసే పరిస్థితి లేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో బీజెపికి కూడా ఇదేగతి పడుతుందని జోశ్యం చెప్పారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా భారతదేశ ప్రజలందరికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి స్టాలిన్, బాలరాజు, మహిళ కన్వీనర్ భవాని, ప్రధాన కార్యదర్శి రాంబాబు, లక్ష్మణ్, బంటి సైదులు, బాబురావు, సురేష్‌బాబు, రాజేష్, లక్ష్మణ్, బన్ని, తిరుపతమ్మ, శివ, నరేష్, మహేష్, యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు డిసెంబర్ 30 వరకు పొడగింపు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవతరగతి ఉత్తీర్ణులైనవారు ఓపెన్ ఇంటర్‌ను ఒకే ఏడాదిలో పూర్తిచేసే అవకాశం కల్పిస్తుందని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ ఖాజామొయినుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓపెన్ స్కూల్లో చేరే ందుకు ఆసక్తి ఉన్నవారు అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 30 తేదీ ఆఖరి తేదీ అని ఆయన తెలియజేశారు.ఇతర వివరాలకు 6304949238ని సంప్రదించాలన్నారు.

# నకిలీ యాప్స్ పై, వస్తువుల పై ప్రజలకి అవగాహన కల్పించాలి

## వినియోగదారుల ఫోరం ద్వారా ఉచిత సేవలు

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : నకిలీ వస్తువులపై, యాప్స్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారి డి రాజేశ్వర్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాతీయ వినియోగదారుల దినోత్సవంను డిజిటల్ వినియోగం, వర్చువల్ విచారణ ద్వారా వినియోగాదరుల న్యాయం అనే థీమ్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్‌లైన్ ద్వారానే కొనుగోలు చేస్తున్నామని ఏదీ నకిలీ వస్తువో గుర్తించడం చాలా కష్టం కాబట్టి ప్రభుత్వ అనుమతులు ఉన్న యాప్స్‌ను, వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే మొబైల్‌లో ఉపయోగించాలని తెలిపారు. ఏమైనా నకిలీ వస్తువులు గుర్తిస్తే నల్గొండలో గల వినియోగదారుల ఫోరం నందు ఫిర్యాదు చేయాలని అక్కడ వినియోగదారులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. ఆన్‌లైన్‌లో సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోతే గంట లోపల దగ్గర గల పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు డి ప్రేమ్‌సాగర్, అసిస్టెంట్ డిఎస్ఓ శ్రీనివాసరెడ్డి, రేషన్ డీలర్లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో ఈ సేవ కేంద్రాన్ని హైకోర్టు ప్రధాన కార్యదర్శి జస్టిస్ అలోక్ అరాధే మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. హుజూర్‌నగర్ న్యాయస్థానంతో రాష్ట్రంలోని 29వ ఈ సేవ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాల వలన కక్షిదారులకు అనేక ప్రయోజనాలతో పాటు న్యాయస్థాల కార్యకలాపాల ప్రక్రియ ప్రతి గడపకు చేరినట్లు అవుతుందని ఈ సేవా కేంద్రాల వలన సమయం ఆదా అవుతుందని తెలిపారు. జైలులో ఉన్న ఖైదీలతో పాటు వారి కుటుంబ సభ్యులు ములాఖత్ ద్వారా మాట్లాడటం,జరిమానా చలానాలను చెల్లించడం,కోర్టులోని రికార్డుల నకలు తీసుకోవడం వంటి అనేక ప్రయోజనాలు ఈ సేవ కేంద్రాల ద్వారా లభిస్తాయని వివరించారు. కక్షిదారులుఈ సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు,కొట్టు సురేష్, సత్యావతి, నాజీర్, మాధవి, జబ్బార్, అచ్చాలు, నరేష్, కిరణ్, శిరీష, నవీన్, మహేశ్వరీ, సరస్వతీ, రవి, సుకన్య, సిరాజ్ పాల్గొన్నారు.

# మన ఇసుక మనపాలసీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ; తెలంగాణరాష్ట్రప్రభుత్వంపవేశపెట్టిన మనఇసుక మనపాలసీ పథకాన్ని తిరుమలగిరి మండల ప్రజలు ఆన్‌లైన్ ద్వార స్లాట్‌బుకింగ్ చేసుకొని నందాపురంలొని ఇసుక రిచ్ ద్వార ఇసుకను నడుపుటకు పర్మిషన్‌లు ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో హరిప్రసాద్ తెలిపారు. ఈ పాలసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని

## పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే పార్లమెంట్ లో స్వయాన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు మండిపడ్డారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో అంబెడ్కర్‌కు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ పై కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబెడ్కర్ విగ్రహం వరకు ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు వినతి పత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశం అత్యున్నత విలువలు కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం ఉందని ఆయన అన్నారు. ఈ స్వాతంత్ర్య భారత దేశంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తెలిపారు. రాజ్యాంగాన్ని మొదట్లోనే వ్యతిరేకిస్తూ వచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్ళు అది మళ్ళీ అమిత్ షా మాటలతో మరోసారి పార్లమెంట్ సమావేశంలో స్పష్టం అయిందని అన్నారు. దళితులు,అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి వారి జీవన విధానంపై ఏ ఒక్క రోజు కూడా మాట్లాడలేదని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పై చిత్తశుద్ధి లేదని దురహంకార, అధికార మదం ఎక్కి ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. (అబ్ కీ బార్ చార్సో బహర్) అన్న మాటలు ఏమయ్యాయని అదేవిధంగా 400 సీట్లు మోడీ సర్కారు గెలిచి ఉంటే రాజ్యాంగం మరిస్తారు ముందే ప్రజలు గ్రహించి ఓడించి, 240 సీట్లకు బిజెపి పరిమితం చేశారని అని అన్నారు. పేద ప్రజల గుండె చప్పుడు అంబెడ్కర్ అని అలాంటి అంబెడ్కర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని,అంబెడ్కర్ అంటేనే కనిపించని దేవుడు అని అన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా మేధావిని విమర్శించడం సిగ్గుచేటుగా ఉందని ధ్వజమెత్తారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని అదేవిధంగా పార్లమెంటు సేషన్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే తనను కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడికక్కడ గిరవ్ చేసి నిలదీస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంధాల చైర్మన్ మహమ్మద్ ఊర్ రహమాన్ అవేస్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ పోత్తం శెట్టి వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, నాయకులు తంగడపల్లి రవికుమార్,పోత్నక్ ప్రమోద్ కుమార్, నజీర్, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలాల్‌పురం చెరువుకట్ట వద్ద భారీ కేడ్ల ఏర్పాటు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామ సమీపంలోని చెరువు కట్ట మూలమలుపు వద్ద రాచకొండ కమిషనర్ ఆద్వర్యంలో మంగళవారము పో చంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి సమక్షంలో ప్రమాదాలను నివారించడానికి 11 బారి కేడ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది యువకులు తదితరులు ఉన్నారు.

సూర్య



# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని రాష్ట్రనీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి జీవితానికి కావాలి పర్వదినం. ప్రపంచ శాంతి కొరకు మనమందరం కలిసి ఉండాలని మంత్రి అభిలాషించారు. జిల్లా ప్రజలకు దేవుడి దయవల్ల దీర్ఘాయువు కలగాలని, మరింత కాలం సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

**శాంతి, సామరస్యాలకు ప్రతీక క్రిస్మస్.. ః జగదీష్‌రెడ్డి**



శాంతి, సామరస్యాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో క్రీస్తుబోధనలు మానవాళికి ఆచరనీయమని, ఏసుప్రభువు జీవనం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుతూ ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని కోరారు.



**సూర్యాపేట ః** ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ప్రతిరోజు, ప్రతి ఇంట్లో హరిహరపుత్ర అయ్యప్ప శరణు ఘోష

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాజపల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, సనాతన ధర్మం పాటించాలని, గోడకొండ్ల గ్రామంలోని వారి గృహంలో ఇంటింటికి శరణు ఘోష, ప్రతిరోజు అయ్యప్ప శరణు ఘోష కార్యక్రమము నిర్వహించారు. గురు స్వామి ఈ. భరత్ స్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. గణపతికి, సుబ్రహ్మణ్య స్వామికి, అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు ఇడుకుల భరత్, పుప్పాల వెంకటేశ్వర్లు, మల్లోజు గణేష్, సాలయ్య, అయ్యప్ప స్వాములు, గణేష్, వినీత్, కోటి, కన్నె స్వాములు సురిగి శేఖర్, నిరంజన్ కుమారుడు మణికంఠ, స్వాములు తదితరులు ఉన్నారు. సాయంత్రం అయ్యప్పలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పూజ సందర్భంగా బి.నిరంజన్ శ్రీదేవి దంపతులను అయ్యప్పలు ఆశీర్వదించారు.

# వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః తెలంగాణ నాఫెడ్, మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో పిఏసిఎస్ సూర్యాపేట సంఘం ద్వారా కందుల కొనుగోలు కేంద్రంను మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు మాట్లాడుతూ రైతులు తేమ 12శాతం, ఇతర పదార్థములు 2శాతం, దెబ్బ తగిలిన గింజలు 3శాతం, రంగుపోయినవి కొద్దిగా దెబ్బతిన్న గింజలు 4శాతం, పక్వం కాని ముడుకోని పాము గింజలు 3శాతం, పురుగు పట్టిన గింజలు 1శాతం, ఇతర పంట గింజలు 3శాతం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని తెలిపారు. రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలని సరుకును అమ్మడానికి తెచ్చే ముందు తాలు గింజలు, కల్తీ గింజలు పొట్టు ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే సరుకు నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందన్నారు. కావల్సిన ధృవీకరణ పత్రాలు పట్టాపాసుబుక్స్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఏఈవో ధృవీకరణపత్రము కందులను కేంద్రమునకు తీసుకొని రావల్సినదిగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట మార్కెట్ కమిటి ఖాసీం, మార్కెఫెడ్ వీరస్వామి, దేవేందర్, సంఘ సీఈఓ జె శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ డిసెంబర్ 24 తారీకు హాలియా పట్టణ లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో ప్రభుత్వ ఆదేశాలతో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ. సహనం కరుణ దయ మేలుకొలుపుతూ యేసు బోధనలు ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణ నిస్తుంది అన్నారు. తదనంతరం కల్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ 66 చెక్కులను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారుడు నరేందర్ రెడ్డి. మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి. కర్ణాటక లింగారెడ్డి కాకునూరు నారాయణ. భగవాన్ నాయక్, రాజేందర్ రెడ్డి. రామేశ్వరి. యువ నాయకులు భానుచందర్ రెడ్డి, హాలియా తాసిల్దార్ రఘు. కృష్ణయ్య, అనిల్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ విష్ణు. ఆర్ ఐ నవీన్. అశోక్ రెడ్డి. పాస్టర్లు నంద్యాల ఎలిషారావు సూర్యనారాయణ, చెర్రీ ఏసన్న కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సభ్యుల పై నిరాధారమైన ఆరోపణలు తగదు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల,పాలకవీడు, గరిడేపల్లి మండలాలలోని పేదప్రజలకు, విద్యార్థులకు,దివ్యాంగులకు,విద్యా, వైద్య,ఆర్థిక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులపై ఒక ప్రజాప్రతినిధి,ఒక ఉపాధ్యాయ సంఘం ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణ చేయడాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి తీవ్రంగా ఖండించారు.సేవా కార్యక్రమాలలో నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముందజలో ఉందని తెలిపారు.ఈ క్లబ్‌లో వ్యాపారులు,రిటైర్డ్ ఉద్యోగులు,ప్రభుత్వ ఉద్యోగులు,రైతులు మొత్తం 66 మంది సభ్యత్వాలు కలిగి ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని వర్గాల పేద ప్రజలకు నగదు రూపంలో, వస్తు రూపంలో , వైద్యం కొరకు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ సేవలో భాగంగా ఈ నెల 18న జరిగిన మెగా ఉచిత గుండె,ఎముకల వైద్య శిబిరం నిర్వహణలో ఒక ప్రజాప్రతినిధి, ఒక ఉపాధ్యాయ సంఘం ఎటువంటి నిజనిర్ధారణ లేకుండా చేసిన ఆరోపణలు ఖండిస్తున్నట్లు తెలిపారు. గత 24 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలలో 80శాతం ప్రభుత్వ పాఠశాలల, నిరుపేద విద్యార్థులకు, నినిరుపేద ప్రజలకు,దివ్యాంగులకు సేవలు అందిస్తున్నామన్నారు. నాలుగు సంవత్సరాలుగా మూడు మండలాలలో ప్రభుత్వ పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయాలలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నాము అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ, నిరుపేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ ప్రతి సంవత్సరం కొన్ని పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ, పాఠశాలలకు మైక్ సెట్ పంపిణీ, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఫ్యాడ్స్, స్టడీ చైర్స్ పంపిణీ , ప్రభుత్వ పాఠశాలలకు గేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల సమయంలో కాకుండా ఉదయం, సాయంత్రం సెలవు దినాల్లో క్లబ్ సభ్యులైన ఉపాధ్యాయులు సమయం, ధనం వెచ్చిస్తూ సామాజిక కార్యక్రమాలు చేయడం త ప్పు అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. మండలంలోని కొంత మంది ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్, ఫైనాన్స్‌లు, వైన్స్ షాపులలో వాటాలు కలిగి, ఇన్సూరెన్స్, చిట్టీలు, కళాశాలలకు పిఆర్వోలుగా , ఇతరత్రా వ్యాపారాలు, ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని అన్నారు. క్లబ్ సభ్యులైన కొంత మంది ఉపాధ్యాయులు సెలవు పెట్టి సేవా కార్యక్ర మంలో పాల్గొనడం తప్ప, పాఠశాలకు డుమ్మా కొట్టే ఉపాధ్యాయులను గుర్తించి వారిపై చర్యలు తీసుక్వోల్సిందిగా నేరేడుచర్ల ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ పక్షాన కోరుతున్నామని అన్నారు. సేవ చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించాల్సింది పోయి వారిపై అసత్య ఆరోపణలు చేస్తూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం తగునా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు వ్యక్తిగత నిరాధారమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.